జగన్ అక్కున చేర్చుకున్నారు

మలికిపురం: టీడీపీ కోమాలో ఉండగా పదేళ్ల పాటు పార్టీని నెట్టుకొస్తే చంద్రబాబు తనను అవమానించారని, కాని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం తనను అక్కున చేర్చుకుని గౌరవించారని రాజోలు అసెంబ్లీ వైఎస్సార్ సీపీ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు అన్నారు.

పార్టీ అధిష్టానం రాజోలు నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించిన నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన గౌరవాన్ని నిలబెట్టుకుని నియోజకవర్గంలో పార్టీని గెలిపిస్తానన్నారు. తన 43 ఏళ్ల రాజకీయ జీవితంలో జగన్‌లాంటి అద్భుతమైన నేతను చూడలేదని, ఆయన సేవలు రాష్ట్ర ప్రజలకు అవసరమని చెప్పారు. గత ఐదేళ్లుగా జగన్ సైలెంట్ మోడ్‌లో రాష్ట్రాన్ని అద్భుతంగా అభివృద్ధి చేశారని, మళ్లీ ఆయనే సీఎం అవుతారన్నారు. దేశానికే తలమానికంగా రాష్ట్రాన్ని తీర్చి దిద్దారని, ప్రతిపక్షాల బోడి విమర్శలు జగన్‌ను ఏమీ చేయలేవన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీనే గెలుస్తుందని చెప్పారు.

బయోడేటా



1. పేరు: గొల్లపల్లి సూర్యారావు
2. ప్రస్తుత హోదా: వైఎస్సార్ సీపీ రాజోలు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి
3. విద్యార్హతలు: ఎంఏ, ఎల్‌ఎల్‌బీ(టెలీ కమ్యూనికేషన్స్)
4. కుటుంబ వివరాలు: భార్య లూధియమ్మ, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె
5. రాజకీయ నేపథ్యం: 1981 కొత్తపేట సమితి అధ్యక్షులు. 2009లో కాంగ్రెస్ నుంచి అల్లవరం ఎమ్మెల్యేగా, రాష్ట్ర పశుసంవర్ధక శాఖా మంత్రిగా పనిచేశారు. 2014–19లో రాజోలు నుంచి టీడీపీ ఎమ్మెల్యే.
6. చేపట్టిన సామాజిక అభివృద్ధి, కార్యకలాపాలు: దక్షిణ భారతదేశంలో బుద్ధిజం అభివృద్ధి

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కార్యాచరణ



మామిడికుదురు: వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ చేపట్టి ఆ దిశగా ఎన్నికల్లో ముందుకు వెళ్తానని పి.గన్నవరం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు చెప్పారు. పార్టీ అధిష్టానం పి.గన్నవరం నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించిన నేపథ్యంలో వేణుగోపాలరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందన్నారు. లంక గ్రామాలు ఎక్కువగా ఉన్న నియోజకవర్గంలో ముంపు సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తామన్నారు. సుదీర్ఘ కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న గోదావరి నదీకోత నివారణకు రివిట్‌మెంట్ నిర్మాణంతో పాటు గ్రోయన్ల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న లంక గ్రామాలకు ఇరిగేషన్ సదుపాయం కల్పించాలన్న డిమాండ్‌ను నెరవేరుస్తామన్నారు. గ్రామాల్లో ప్రజల నుంచి వైఎస్సార్ సీపీకి విశేష ఆదరణ లభిస్తోందని వేణుగోపాలరావు పేర్కొన్నారు. ఇదే ఉత్సాహంతో పార్టీ శ్రేణులను సమాయత్తం చేసుకుంటూ ఎన్నికల్లో విజయం సాధిస్తామని వేణుగోపాలరావు ధీమా వ్యక్తం చేశారు.

బయోడేటా

పేరు: విప్పర్తి వేణుగోపాలరావు
విద్యార్హత: బీటెక్ సివిల్ ఇంజినీరింగ్
తండ్రి: విప్పర్తి రామమోహనరావు
తల్లి: కామాక్షమ్మ
స్వగ్రామం: నందంపూడి, అంబాజీపేట మండలం
ఫ్యామిలీ: భార్య: తోట అంజిలక్ష్మి (కాపు, లవ్ మ్యారేజ్)
కొడుకులు: నిఖిల్ కృష్ణ ఎంటెక్, రామమోహనరావు బీటెక్

వేణుగోపాలరావు ఇరిగేషన్ శాఖలో జూనియర్ ఇంజినీర్‌గా చేరారు. సూపరింటెండెంట్ ఇంజినీర్‌గా పదవీ విరమణ పొందారు. ధవళేశ్వరం పరిధిలో 36 సంవత్సరాలు విధులు నిర్వహించారు. 2012లో వైఎస్సార్ సీపీలో చేరారు. పి.గన్నవరం నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా పని చేశారు. పి.గన్నవరం నుంచి వైఎస్సార్ సీపీ తరఫున జెడ్పీటీసీగా గెలుపొందారు. 2021 సెప్టెంబర్ 25వ తేదీన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ప్రస్తుతం పి.గన్నవరం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జిగా పని చేస్తున్నారు.

వరుస విజయాలతో ముందుకు

బయోడేటా



పేరు: చిర్ల జగ్గిరెడ్డి
తండ్రి: దివంగత సోమసుందరరెడ్డి, మాజీ ఎమ్మెల్యే
తల్లి: దివంగత రాధాదేవి
భార్య: లావణ్య
కుమారుడు: సోమసుందరరెడ్డి
కుమార్తె: శ్రీనిధిరెడ్డి
పుట్టిన తేదీ: 26-11-1970
పుట్టిన ఊరు, నివాసం: గోపాలపురం, రావులపాలెం మండలం
విద్యార్హతలు: ఎంబీఏ (బెంగళూరు), 1998
కుటుంబ వృత్తి: వ్యవసాయం, వ్యాపారం

కుటుంబ వివరాలు

ఎమ్మెల్యే జగ్గిరెడ్డి తాత దివంగత చిర్ల జగ్గిరెడ్డి 1957కు ముందు గోపాలపురం గ్రామ సర్పంచ్‌గా, 1987లో కొత్తపేట పంచాయతీ సమితి ప్రథమ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఆయన రాజకీయ వారసునిగా కుమారుడు సోమసుందరరెడ్డి రాజకీయ అరంగేట్రం చేసి, నాటి రాజకీయాల్లో తనదైన ముద్రను చాటుకున్నారు. తొలుత 1983లో టీడీపీ అభ్యర్థిగా విజయం సాధించారు. 1989లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికయ్యారు. అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజా సేవలో గడిపారు.

రాజకీయ నేపథ్యం

సోమసుందరరెడ్డి రాజకీయ వారసునిగా ఆయన కుమారుడు జగ్గిరెడ్డి 2001లో రాజకీయ అరంగేట్రం చేశారు. నాడు స్థానిక సంస్థల ఎన్నికల్లో రావులపాలెం జెడ్పీటీసీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికయ్యారు. 2004 అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తపేట నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా, 2014, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా వరుసగా విజయం సాధించారు.

క్లుప్తంగా

మాదిగలంతా ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలి



మాదిగల ఆత్మీయ సదస్సులో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ విప్పర్తి(చిత్రంలో ఎమ్మెల్సీ ఇజ్రాయిల్)

పి.గన్నవరం: మాదిగల అభ్యున్నతికి పాటుబడుతున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో మాదిగలంతా మద్దతు పలికి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. పి.గన్నవరం అసెంబ్లీ అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్‌సీపీ మండల మాదిగ విద్యార్థి అధ్యక్షుడు కొండేటి సురేష్‌బాబు అధ్యక్షతన శనివారం పి.గన్నవరంలో జరిగిన సమావేశంలో ఇజ్రాయిల్, వేణుగోపాలరావులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విప్పర్తి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం పాటుబడుతున్న జగన్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వరరావు, చుట్టుగుల్ల రాంబాబు, చేట్ల రామారావు, అడ్డగళ్ల శ్రీను, కాప చంద్రరావు, మల్లవరపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

క్యాటిల్ ఫామ్ సందర్శన

ఆలమూరు: మండలంలోని గుమ్మిలేరులో ప్రఖ్యాతి గాంచిన దేశవాళీ పుంగనూరు ఆవుల ఫామ్‌ను హర్యానా రాష్ట్ర పశుసంవర్ధక శాస్త్రవేత్తలు శనివారం సందర్శించారు. హర్యానాలోని కర్నాల్ నేషనల్ బ్యూరో ఆఫ్ యానిమల్ రీచార్జ్‌కు చెందిన శాస్త్రవేత్తలు డా.కేఎన్ రాజా, డా.సోనికా అహ్లావత్ బృంద సభ్యులు గుమ్మిలేరులో పర్యటించారు. ఉత్తమ పశుపోషక అవార్డు గ్రహీత రెడ్డి సత్తిబాబుకు చెందిన పుంగనూరు క్యాటిల్ ఫామ్‌ను సందర్శించి దేశవాళీ ఆవుల పెంపకం తీరు తెన్నులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాడి రైతు సత్తిబాబు చేస్తున్న కృషిని వారు అభినందించారు. ఆలమూరు, రామచంద్రాపురం ఏడీలు ఎల్.అనిత, ఓ.రామకృష్ణ, పశువైద్యాధికారి సుభాష్ చంద్ర పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి



లబ్ధిదారులకు ఇళ్ల స్థల హక్కు పత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు

అయినవిల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుందని, మళ్లీ ఆయన్నే రాష్ట్ర ప్రజలు సీఎంగా చేయాలని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ప్రమద్వర ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు 1,905 మందికి ఇంటి స్థల హక్కు పత్రాలు పంపిణీ చేశారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు కుడుపూడి విద్యాసాగర్, వైస్ ఎంపీపీ బయ్యా చినబాబు, శీలం వెంకటేశ్వరరావు, మేడిశెట్టి శ్రీనివాస్, బొంతు శ్రీను, పచ్చిమాల సుబ్బారావు, యడ్ల పండు తదితరులున్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

అయినవిల్లి: కులం పేరుతో దూషించారంటూ అయినవిల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎస్‌ఐ బి.రాజేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మడుపల్లికి చెందిన డాతి మౌనిక కాకినాడలోని ఓ డయోగ్నోస్టిక్ సెంటర్‌లో పనిచేస్తుంది. అక్కడే పనిచేస్తున్న అమలాపురానికి చెందిన కొండేటి బాలనాగసూర్యసాయి సచిన్ ప్రేమ పేరుతో ఆమెకు శారీరకంగా దగ్గరయ్యాడు. ఇద్దరూ అన్నవరం దేవస్థానంలో పెళ్లి చేసుకున్నారు. అనంతరం సచిన్ కనిపించకుండా పోయాడు. అమలాపురం పోలీస్‌స్టేషన్‌లో అదృశ్యం కేసు నమోదుచేయడంతో పోలీసులు వెతికి పట్టుకున్నారు. తనతో రమ్మని కోరగా కుటుంబ సభ్యులు ఒప్పుకోవడం లేదని చెబుతూ సచిన్ తనను కులం పేరుతో దూషించాడంటూ మౌనిక ఫిర్యాదు చేయడంతో సచిన్, అతడి కుటుంబ సభ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రాజేష్‌కుమార్ తెలిపారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో పలువురి చేరిక



నగరంలో వైఎస్సార్ సీపీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పుతున్న జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు

మామిడికుదురు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన మెచ్చి ఎంతో మంది పార్టీలో చేరుతున్నారని పి.గన్నవరం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు పేర్కొన్నారు. శనివారం టీడీపీ నుంచి నగరం గ్రామానికి చెందిన రాయుడు శ్రీనివాస్, బొంతు సత్యవతి, పెచ్చెట్టి తులసీరత్నం, కుడుపూడి సత్యనారాయణ తదితరులు వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి విప్పర్తి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అన్ని వర్గాలకు, కులాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి ప్రజల్లో మరింత ఆదరణ పెరిగిందన్నారు. మాట తప్పడు, మడమ తిప్పడు, చెబితే చేస్తాడు అన్న నమ్మకం ప్రజల్లో కలిగిందన్నారు. అనంతరం నగరం పంజీషా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. కో–ఆప్షన్ సభ్యుడు నూర్జెన్ అబ్బాస్ స్వగృహం వద్ద ముస్లిం పెద్దలతో సమావేశమయ్యారు. ఆయా కార్యక్రమాల్లో గ్రామ శాఖ అధ్యక్షుడు కడలి శ్రీనివాస్, మండల శాఖ అధ్యక్షుడు కొమ్ముల రాము, ఎంపీటీసీ జాలెం అనూష, జక్కంపూడి తాతాజీ, సజ్జాద్ హుస్సేన్, జక్కంపూడి వాసు, తేతల మోహన్‌రెడ్డి, అన్వర్ తాహిర్ హుస్సేన్, నెల్లి దుర్గాప్రసాద్, తులా గోపాలకృష్ణ, తాడి రామకృష్ణ పాల్గొన్నారు.

ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా 'తెన్నేటి'



తెన్నేటి కిషోర్

రాజోలు: రాష్ట్ర వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా రాజోలు గ్రామానికి చెందిన తెన్నేటి కిషోర్ నియమితులయ్యారు. శనివారం ఈ మేరకు కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి తనకు ఉత్తర్వులు వచ్చాయని కిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు ఎస్సీ సంఘాల నాయకులు అభినందించారు. తనకు పదవినిచ్చి గౌరవించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిలకు తెన్నేటి కిషోర్ కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్ సీపీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

లోక్ అదాలత్‌లో 78 కేసుల పరిష్కారం



కొత్తపేట కోర్టులో కేసు విచారిస్తున్న న్యాయమూర్తులు భాస్కరరావు, వజ్రకుమార్

కొత్తపేట: స్థానిక కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 78 కేసులు పరిష్కరించారు. జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం.భాస్కరరావు అధ్యక్షతన జరిగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కె.వజ్రకుమార్ పాల్గొన్నారు. మనీ దావా కేసులు 3, ఈపీలు 2, చెక్ బౌన్స్ కేసులు 2, మెయింటెనెన్స్ కేసులు 6, సీసీ ఐపీసీ కేసులు 39, బీఎస్ఎన్ఎల్ కేసులు 23, గృహహింస కేసులు 2, ఎక్సైజ్ కేసు 1 పరిష్కరించారు. ఆయా కేసుల ద్వారా రూ.42,72,354 రికవరీ చేశారు. లోక్ అదాలత్ సభ్యుడు ఏటీ ప్రభాకరరావు పాల్గొన్నారు.

పది పరీక్షలకు సర్వం సిద్ధం

- అన్ని పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి
- నియోజకవర్గంలో పరీక్ష రాయనున్న 3,847 మంది విద్యార్థులు



కొత్తపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాట్లపై సమీక్షిస్తున్న ఎంఈఓలు హరిప్రసాద్, లీలావతి

కొత్తపేట: ఉన్నత చదువులకు, ఉన్నతోద్యోగాలకు పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలే ప్రామాణికం. ఆ పరీక్షలకు ఏడాదిగా ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివిన విద్యార్థులకు తమ ప్రతిభను చాటుకునే సమయం ఆసన్నమైంది. సోమవారం నుంచి జరిగే పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. నియోజకవర్గంలో కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు మండలాల్లో 37 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, 26 ప్రైవేటు పాఠశాలల నుంచి 3,371 మంది విద్యార్థులు, సప్లిమెంటరీ విద్యార్థులు మరో 476 మంది కలిపి మొత్తంగా 3,847 మంది విద్యార్థులు పరీక్షలకు సిద్ధమయ్యారు. కొత్తపేట మండలంలో ఏర్పాటుచేసిన 5 సెంటర్లలో 1,046 మంది, రావులపాలెం మండలంలో 6 సెంటర్లలో 1,292 మంది, ఆత్రేయపురం మండలంలోని 3 సెంటర్లలో 574 మంది, ఆలమూరు మండలంలోని 3 సెంటర్లలో 935 మంది పరీక్షలు రాయనున్నారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలతో కూడిన ఏర్పాట్లు చేశారు. కొత్తపేట మండలంలోని 5 సెంటర్లను ఎంఈఓ మట్టపర్తి హరి ప్రసాద్, ఎంఈఓ- 2 కె.లీలావతి పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన నియమ, నిబంధనలపై ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులతో సమీక్షించారు.

పరీక్షా కేంద్రాల్లో సౌకర్యాలు సమకూర్చాం



మండలంలోని టెన్త్ పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు సమకూర్చాం. మంచినీరు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు ఏర్పాటుచేశాం. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించింది.

– మట్టపర్తి హరిప్రసాద్, ఎంఈఓ, కొత్తపేట

ప్రశాంతంగా పరీక్షలు రాయాలి



విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి. త్వరగా జీర్ణమయ్యే ఆరోగ్యకరమైన సాత్విక ఆహారాన్నే తీసుకోవాలి. రాత్రిళ్ళు నిద్రమాని చదవడం వల్ల ఉదయం పరీక్షలు రాయలేని పరిస్థితి ఏర్పడే ప్రమాదముంది. కొంత విశ్రాంతి తీసుకుని చదివితే మంచిది.

– డాక్టర్ ఎం.సుమలత, డివిజన్ వైద్యాధికారి, కొత్తపేట

వైఎస్సార్ సీపీ ప్రభంజనం ఖాయం



రాజోలులో ఎండీ ఆస్పత్రి వీధిలో సీసీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు



రామరాజులంకలో సీసీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు

సఖినేటిపల్లి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన రూ.20 లక్షలతో సఖినేటిపల్లిలంక మెయిన్‌లో నిర్మించిన సీసీ రోడ్డును, సచివాలయం-2లో మరో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే రాపాక ప్రారంభించారు. సఖినేటిపల్లిలో ఎన్ఆర్ఈజీఎస్ గ్రాంటు రూ.25 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ నూతన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ గొల్లమందల చిట్టిబాబు, రేపూరి ఏసు నరసింహరాజా, ఎంపీపీ వీరా మల్లిబాబు, వైస్ ఎంపీపీ రాపాక దీవెన కుమారి, ఎంపీటీసీ నల్లి రత్నకుమార్, కోఆప్షన్ మెంబర్ బళ్ల నోబుల్ ప్రభాకర్, కుసుమ చంద్రశేఖర్, రుద్రరాజు రంగరాజు పాల్గొన్నారు.

సంక్షేమానికి చిరునామా వైఎస్సార్ సీపీ

రాజోలు: రాష్ట్రంలో సంక్షేమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిరునామాగా నిలిచిందని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. శనివారం శివకోడు, రాజోలు, కడలి గ్రామాల్లో గడప గడపకూ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాపాక మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలను ఎలాంటి వివక్షకు తావు లేకుండా అర్హత ఒక్కటే ప్రామాణికంగా అమలు చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ సీఎంగా జగన్ మోహన్ రెడ్డిని విజయపథంలో నిలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మట్టా శైలజ, సర్పంచ్‌లు నక్కా రామారావు, రేవు జ్యోతి, చొప్పల గుణనాథ్, ఎంపీటీసీలు చెల్లింగి లక్ష్మీఈశ్వరి, కొపనాతి పుష్పలత, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తెన్నేటి కిషోర్, కేఎస్ఎన్ రాజు, దార్ల పెదబాబు, మట్టా ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల ప్రారంభం

మలికిపురం: మండలంలోని రామరాజులంకలో సచివాలయ భవనం, సీసీ రోడ్లను ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు శనివారం ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ మేడిచర్ల వెంకట సత్యవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు బల్ల ప్రసన్నకుమారి, సర్పంచ్ కాకర శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు మేడిచర్ల వెంకట్రాజు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఇందుకూరి



పి.గన్నవరం: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా పి.గన్నవరం మండలం రాజులపాలెం గ్రామానికి చెందిన ఇందుకూరి నర్సింహరాజు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఆయనకు నియామకపు ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తన మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పాటుబడతానన్నారు. తన నియామకానికి కృషి చేసిన సీఎం జగన్, ఎంపీలు విజయసాయిరెడ్డి, మిధున్‌రెడ్డి, పిల్లి సుభాష్‌చంద్ర బోస్ తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

భారీ మెజార్టీతో విజయం సాధిస్తాం

పి.గన్నవరం: నియోజకవర్గ ప్రజలు, పార్టీ శ్రేణుల ఆశీస్సులతో పి.గన్నవరం అసెంబ్లీ స్థానం నుంచి భారీ మెజార్టీతో విజయం సాధిస్తానని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు ధీమా వ్యక్తం చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ అభ్యర్థిగా తనను ఎంపిక చేసిన సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పి.గన్నవరం వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా విప్పర్తిని ప్రకటించిన అనంతరం పార్టీ కార్యాలయం వద్ద కార్యకర్తలు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. పార్టీ శ్రేణులు తరలివచ్చి విప్పర్తిని అభినందించారు. పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి అంబేడ్కర్, రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నక్కా వెంకటేశ్వరరావు, తెన్నేటి కిషోర్, సాధనాల రమేష్, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పీకే రావు, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు గన్నవరపు శ్రీనివాసరావు, బూడిద వరలక్ష్మి, కొమ్ముల రాము పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి



ఉయ్యూరువారి మెరకలో పార్టీ నాయకులతో ఎమ్మెల్యే అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు



కొత్తలంకలో పార్టీ కేడర్‌తో గొల్లపల్లి సూర్యారావు

సఖినేటిపల్లి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వైఎస్సార్ సీపీ రాజోలు అసెంబ్లీ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు కోరారు. శనివారం ఉయ్యూరువారి మెరకలో సర్పంచ్ ఓగూరి రత్నకుమారి ఇంటి వద్ద పార్టీ కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ భవిష్యత్తులో పేదలకు మరిన్ని సంక్షేమ పథకాల అమలుకు జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సి బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం సెక్రటరీ బండారు కాశీ, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు తాడి సహదేవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు కారుపర్తి భాస్కరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కూనపరెడ్డి రాంబాబు, యూత్ సభ్యులు మోకా సురేష్, యడ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలతో గొల్లపల్లి సమావేశం

సఖినేటిపల్లి: రాజోలు వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు శనివారం అప్పనరాముని లంక శివారు కొత్తలంక వద్ద వైఎస్సార్ సీపీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. రానున్న ఎన్నికల్లో సమష్టి కృషి ద్వారా రాజోలులో పార్టీ జెండా ఎగిరేలా అంతా సన్నద్ధం కావాలని కోరారు. ఈ సందర్భంగా గొల్లపల్లిని స్థానికులు సత్కరించారు. మాజీ సర్పంచ్ చొప్పల రాజబాబు, పాస్టర్ అశోక్, చిలకరెడ్డి, పొలు రామారావు పాల్గొన్నారు. అనంతరం సఖినేటిపల్లి రత్నాలపేటలో పార్టీ నాయకులతో ఆయన సమావేశమయ్యారు. కార్యక్రమాల్లో గొల్ల చంటిబాబు, సరెళ్ళ విజయ్ ప్రసాద్, రత్నాలపేట యూత్ పాల్గొన్నారు.

మలికిపురం: మలికిపురంలో పార్టీ సీనియర్ నాయకులు గెద్దం తులసి భాస్కర్ ఆధ్వర్యంలో గ్రామ పార్టీ నాయకులను రాజోలు వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు స్థానిక పంచాయతీలో కలిశారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. పార్టీ నేతలంతా సూర్యారావుకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సీతామహాలక్ష్మి, కోళ్ల వేణు, దొమ్మేటి ఉమ, కుడిపూడి శ్రీను, మేడిది దేవి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి కచ్చితంగా పాటించాలి

పి.గన్నవరం: ఎన్నికల నియమావళి కచ్చితంగా పాటించాలని ఓటరు నమోదు సహాయ అధికారి, తహసీల్దార్ ఎస్కే హుస్సేన్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం రాజకీయ పార్టీల నాయకులు, అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫ్లెక్సీలు, బ్యానర్లను తొలగించాలని, రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలని సూచించారు. ఎంపీడీఓ త్రిశూలపాణి, డీటీ దేవళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలన స్వర్ణయుగం

జెడ్పీ చైర్మన్ వేణుగోపాలరావు, ఎమ్మెల్యే చిట్టిబాబు



చిరతపూడిలో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన జెడ్పీ చైర్మన్, ఇన్‌చార్జి వేణుగోపాలరావు, ఎమ్మెల్యే చిట్టిబాబు

అంబాజీపేట: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న పాలన రాష్ట్ర చరిత్రలో స్వర్ణ యుగంగా మిగిలిపోతుందని ఉమ్మడి జిల్లా జెడ్పీ చైర్మన్, ఇన్‌చార్జి విప్పర్తి వేణుగోపాలరావు, ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబులు అన్నారు. శనివారం వారిద్దరూ మాచవరం, చిరతపూడి గ్రామాల్లో సచివాలయాలు, ఆర్బీకే, వెల్‌నెస్ సెంటర్‌లను ప్రారంభించి అనంతరం రహదారి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి వేణుగోపాలరావు, ఎమ్మెల్యే చిట్టిబాబులు మాట్లాడుతూ చిరతపూడిలో రూ.1.50 కోట్లతో మాచవరం -అవిడి ఆర్అండ్‌బీ బీటీ రోడ్డును నిర్మించనున్నామన్నారు. మాచవరం పంచాయతీ పరిధి సచివాలయాలు 1, 2ల్లో రూ.1.10 కోట్లతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ వెల్‌నెస్ సెంటర్‌లను నిర్మించామన్నారు. జగనన్న పాలనలో అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రజలకు సంక్షేమం అందించడంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, సొసైటీ అధ్యక్షుడు దొమ్మేటి సత్యమోహన్, సర్పంచ్‌లు కోట బేబి రాణి, నాగాబత్తుల శాంతకుమారి, మండల ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, జిల్లా రైతు విభాగం కార్యదర్శి కొర్లపాటి కోటబాబు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, సూదాబత్తుల రాము, ఉందుర్తి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతు ప్రయోజనాలకు అహర్నిశలూ కృషి

అంబాజీపేట: రాజకీయాలకతీతంగా రైతుల ప్రయోజనాలకు సొసైటీ అధిక ప్రాధాన్యతనిస్తూ అహర్నిశలూ కృషి చేస్తోందని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు చెప్పారు. అంబాజీపేట సొసైటీ మహాజన సభ శనివారం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ సీఈఓ కుంపట్ల అయ్యప్ప నాయుడు, సొసైటీ అధ్యక్షుడు సత్యమోహన్‌లు మాట్లాడుతూ సొసైటీ ఆధ్వర్యంలో 2024 ఫిబ్రవరి నెలాఖరుకు రూ.5,50,351 లాభం వచ్చిందని, కొత్తగా ఇచ్చిన అప్పులతో కలిపి రూ.9.50 కోట్ల రుణాలు ఇచ్చామన్నారు. అనంతరం సీఈఓ అయ్యప్పనాయుడు 2024–2025 అంచనా బడ్జెట్‌ను ఆమోదించారు. వైస్ ఎంపీపీ సూదాబత్తుల లక్ష్మీభార్గవి, ఎంపీటీసీ వాకపల్లి దొరబాబు, నందెపు సూరిబాబు, మైలా ఆనందరావు పాల్గొన్నారు.